# నిత్యోత్సవాలు

అభిషేకం – 216/- (ఇద్దరికి)

బుధవారం నుండి సోమవారం వరకు ఉదయం 5 గంటలకు భక్తుల స్వహస్తాలతో అమ్మవారికి క్షీరాభిషేకం జరుగును.

గోత్రనామార్చన : 20/-(ఒకరికి)

భక్తుల యొక్క గోత్రనామాలతో అమ్మవారికి అర్చన జరుపబడును.

గర్భాలయ దర్శనం: 100/- (ఇద్దరికి)

అమ్మవారి గర్భాలయ దర్శనం మరియు విశేష అర్చన జరుపబడును.

గోపూజ : 50/- (ఇద్దరికి)

భక్తుల గోత్రనామాలతో ఆలయం లో ప్రత్యేక గోశాల యందు గొవుకు షోడశఉపచార పూజలు జరుపుబడును. గోవులకు ఆహారమునకు విరివిగా విరాళములు ఇచ్చి సహకరించ ప్రార్థన.

చీర మొక్కుబడి: 10/-

అమ్మవారికి భక్తులు తెచ్చిన చీర చూపించి తిరిగి తీసుకోని వెళ్ళుటకు.

వేదాశీర్వచనం -300/-

అమ్మవారి ఆశీర్వచన మండపం నందు వేదాశీర్వచనంతో ఆశీర్వదించి అమ్మవారి శేషవస్త్రాలు(కండువ, రవిక) మరియు ప్రసాదం ఇవ్వబడును.

వాహన పూజలు:

ద్విచక్ర వాహనములు -100/- 4 వీలర్ వాహనములు – 200/-

పెద తీర్థం: 200/-

అమ్మవారికి మొక్కుబడి చెల్లించుకొను వారు తోలు డప్పులతో సారే మరియు మేకను చూపించి మొక్కుబడి చెల్లించుకొనుటకు.

చిన తీర్థం: 25/-

అమ్మవారికి మొక్కుబడి చెల్లించుకొను వారు తోలు డప్పులతో సారె మరియు కోడిని చూపించి మొక్కుబడి చెల్లించుకొనుటకు.

## వారోత్సవాలు

పంచామృత అభిషేకం 516/- ( ఇద్దరికి మాత్రమె )

భక్తుల స్వహస్తాములతో అమ్మవారికి మంగళవారం నాడు మాత్రమె పంచామృత అభిషేకం జరుగును. పంచామృతాలు అనగా పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, ఈ ద్రవ్యములచే జరుపబడును. కావున భక్తులు ఈ అభిషేకము జరిపించుకుని అమ్మవారి తీర్థ ప్రసాదము స్వీకరించగలరు.

దండుమారమ్మ కు అభిషేకం 20/- ( ఒక్కరికి మాత్రమె )

మంగళవారం & శుక్రవారం నాడు ఉపాలయం లో గల శ్రీ దండుమారమ్మ వారికి భక్తుల స్వహస్తాములతో 03 బిందెలు పసుపునీళ్ళ తో అభిషేకం జరుగును.

దండుమారమ్మ కు అభిషేకం 500/- ( ఒక్కరికి మాత్రమె )

మంగళవారం & శుక్రవారం నాడు ఉపాలయం లో గల శ్రీ దండుమారమ్మ వారికి భక్తుల స్వహస్తాములతో 108 బిందెలు పసుపునీళ్ళ తో అభిషేకం జరుగును.

అన్నదానం 5,000/-

మంగళవారం రోజున మధ్యహ్నం 12 గం 30 ని లకు సుమారుగా 200 మంది అమ్మవారి భక్తులకు అన్నదానం జరుగును .

## పక్షోత్సవాలు

## చండీ హోమం 1,500/- (ఇద్దరికి మాత్రమే )

దేవాలయం లో గల ప్రత్యేక యాగశాల యందు ప్రతీ నెల పౌర్ణమి మరియు అమావాస్య తిథి నాడు చండీ హోమం జరుగును (సామగ్రి భక్తులు తీసుకోని రావలెను)

# మాసోత్సవాలు

## నిత్యార్చన 1,000/- ( ఇద్దరికి మాత్రమె )

భక్తుల యొక్క గోత్రనామాలతో ప్రతీ నిత్యం అమ్మవారికి అర్చన జరుగును .

## శ్రీ పోలమాంబ అమ్మవారి హోమం 516/- ( ఇద్దరికి మాత్రమె )

అమ్మవారి నక్షత్రం చిత్తా నక్షత్రం ఆ రోజన అమ్మవారి మూల మంత్రం తో యాగశాల యందు హోమం జరుగును.

## నేస్తాలమ్మ వారికి పంచామృత అభిషేకం 516/- ( ఇద్దరికి మాత్రమె )

నేస్తాలమ్మ వారు సరస్వతి అమ్మవారి అంశ కావున మూల నక్షత్రం నాడు ఉపాలయం లో గల నేస్తాలమ్మవారికి పంచామృతాలతో విశేష అభిషేకం జరుగును.

## లక్ష్మి గణపతి హోమం 516/- ( ఇద్దరికి మాత్రమె )

ప్రతీ నెల సంకష్టహర చతుర్థి నాడు ఆలయం లో గల ప్రత్యేక యాగశాల నందు లక్ష్మి గణపతి హోమం జరుగును.

# వార్షికోత్సవాలు

## ఉగాది , పంచాంగ శ్రవణం

ఆలయం నందు సాయంత్రం అమ్మవారికి పంచాంగ శ్రవణం వినిపించుట

## జాతర పందిర రాట,

అమ్మవారి జాతర కు పనులు ఆరంభం నకు పందిరిరాట వెయ్యబాడును

## చాటింపు ,

ఉగాది తరువాత వచ్చే ఆదివారం నాడు 14 గ్రామాల్లో చాటింపు వేయబడును

## పుట్ట బంగారం { దేవర పండుగ}

ఉగాది తరువాత వచ్చే సోమవారం నాడు ఆలయం నందు యున్న పుట్ట బంగారం నుండి అమ్మవారి పెద్దిల్లు కు ఉరేగింపుగా తీసుకోని వెళ్ళుట

## అమ్మవారి శోభా యాత్ర

అమ్మవారి యొక్క ఉత్సవ మూర్తి ని రథం తో 14 గ్రామాల్లో 06 రోజులు

## తోలేల్లు ఉత్సవం

సోమవారం నాడు గ్రామలో ఊరేగింపు జరుగును అ రోజ రాత్రి మగళవారం ఉదయం 12 గంటల 03 నిమిషాలకు భక్తుల స్వహస్తాలతో అమ్మవారికి పంచామృత అభిషేకం & తోలి దర్శనం పూజ జరుగును .

## అనుపు ఉత్సవం

మంగళవారం నాడు రాత్రి పెద్దింటి నుండి అమ్మవారిని ఉరేగింపుగా తీసుకోని వచ్చి ఆలయం నందు పవలిపు సేవ జరుగును.

## మారువారం

మగళవారం నాడు అధికసంఖ్య అమ్మవారి దర్శనంకు వస్తారు.

## మహాన్నదానం

మారువారం తరువాత వచ్చే శనివారం నాడు సుమారుగా 5,000/-మంది అమ్మవారి భక్తులకు అన్నదానం జరుగును.

## తోమాల సేవ

జాతర లో 3 వ మంగళవారం నాడు అమ్మవారి వివిధ రకాల పుష్పాలతో అలంకరణ జరుగును.

## నవ కుంభారాధన

జాతర లో 4 వ మంగళవారం నాడు అమ్మవారికి 9 రకాల ప్రసాదాలు కుంభం లో పెట్టి నివేదనలు జరుగును.